# SIRప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ తాసిల్దార్ జయరామిరెడ్డి



మంత్రాలయం=ప్రతినిధి)శివసూర్య,జూలై 10:మంత్రాలయం మండలంలో సవరణ ఓటర్ల జాబితా ప్రక్రియను డిప్యూటీ తాసిల్దార్ జయరామిరెడ్డి పరిశీలించారు. మండలంలోని సింగరాజానహల్లి, లక్ష్మరి తదితర గ్రామాల్లో పర్యటించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఆయన వెంట ఉన్నారు.దీూా లతో మాట్లాడిన డిప్యూటీ తాసిల్దార్, ఎన్నికల ఫారాల పంపిణీని మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ నెల 14వ తేదీతో ాх= ప్రక్రియ గడువు ముగుస్తుందని, అందులోగా 100% ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. గడువులోగా ఫారాలు సమర్పించని వారి పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో మృతి చెందిన వారు, వలస వెళ్లిన వారి వివరాలను ప్రత్యేకంగా గుర్తించి నమోదు చేయాలని, ఎటువంటి తప్పులు లేకుండా సక్రమంగా ఫారాలు నింపాలని దీూా లకు సూచించారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల అరికట్టకపోతే ఉద్యమే



మంత్రాలయం(ప్రతినిధి)శివసూర్య,జూలై 10:మంత్రాలయం ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకుడు కృష్ణ ఖాజా మాట్లాడుతూ మంత్రాలయం టౌన్ లోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంవత్సర ఫీజులో 50% ఒకేసారి చెల్లించాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తుందన్నారు. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు ఈ భారీ ఫీజులు కట్టలేక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల్లోనే బుక్స్, బ్యాగులు, షూస్ అమ్ముతూ విద్యా సంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని మండిపడ్డారు. రేకుల కంటైనర్లలో స్కూల్ నడుపుతూ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50% రాయితీ ఇచ్చేది లేదని స్పష్టంగా చెప్పడం దారుణమన్నారు.ఫీజుల భారం కారణంగా చాలా మంది పిల్లలు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారని, ఇది భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

# మసీదు స్థలం ఆక్రమణపై వివాదం అధికారులకు ముస్లిం సోదరుల ఫిర్యాదు



మంత్రాలయం(ప్రతినిధి)శివసూర్య,జూలై 10:మంత్రాలయం పాతఊరిలోని మసీదు వెనుక ఉన్న సర్వే నెంబరు 163/0.08 స్థలంపై వివాదం తలెత్తింది. ఆ స్థలం సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉందని ముస్లిం సోదరులు తెలిపారు. 2009 వరదల్లో తమ వద్ద ఉన్న పత్రాలు కొట్టుకుపోయాయని వారు పేర్కొన్నారు.ఇటీవల ఆ స్థలంలో గనేగంటి శేషమ్మ అనే మహిళ గేదెల పాక వేసుకుందని ఆరోపించారు. తాము అడిగినప్పుడు ఇల్లు కట్టుకున్న తర్వాత స్థలాన్ని ఖాళీ చేస్తానని ఆమె చెప్పిందని తెలిపారు. కానీ ఎవరికీ తెలియకుండా మండల రెవెన్యూ అధికారి సహకారంతో స్వాధీన ధ్రువపత్రం తీసుకుని తన కుమారుడు గనేకంటి గుర్రాజ్ పేరుపై ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు మండల రెవెన్యూ అధికారి రమాదేవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ సభ్యుడు మేకల వెంకటేష్‌లకు ఫిర్యాదు అందజేశారు. స్థలంపై పూర్తి విచారణ జరిపి వాస్తవాలను గుర్తించి తమకు స్వాధీనం చేయాలని కోరారు. లేనిపక్షంలో న్యాయం కోసం ఉన్నత అధికారులను ఆశ్రయిస్తామని వారు హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న తెదేపా నాయకుడు సురేష్ నాయుడు




మంత్రాలయం(కౌతాళం)శివసూర్య, జూలై 10:మానవత్వం అంటే ఇదే అనిపించేలా కౌతాళం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సురేష్ నాయుడు వ్యవహరించారు. నిన్న కౌతాళం మండలం కుప్పగల్ రైల్వే గేటు సమీపంలో కౌతాళం మండల కేంద్రానికి చెందిన బోయ నర్సిరెడ్డి గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రమాదవశాత్తు మరణించారు.విషయం తెలుసుకున్న సురేష్ నాయుడు రాత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు ఉదయం నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉండి సంబంధిత అధికారులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పెద్దతుంబాళం పోలీసు అధికారులతో చర్చించి వాహనాన్ని గుర్తించాలని కోరారు.పోస్టుమార్టం పూర్తయ్యేంత వరకు ఆసుపత్రిలోనే ఉండి కుటుంబానికి అండగా నిలిచారు. వారికి తగిన ఆర్థిక సహాయం అందించి మృతదేహానికి నివాళులు అర్పించారు. నర్సిరెడ్డి కుటుంబం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ప్రయోజనాలు అందే వరకు తాను వెన్నంటి ఉంటానని ధైర్యం చెప్పారు.అనంతరం హల్వి గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు హల్వి సిద్ధప్ప సోదరుడు ఎన్.ప్రహ్లాద్ అనారోగ్యంతో మృతి చెందారు. ప్రహ్లాద్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేంతవరకు పోరాటం మాంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ డిమాండ్



మంత్రాలయం(కోసిగి)శివసూర్య,జూలై 10: వాల్మీకి సామాజిక వర్గాన్ని వెంటనే షెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలని మంత్రాలయం మాంచాల సహకార సంఘం సంచాలకులు చాపల నాగేష్ డిమాండ్ చేశారు. వాల్మీకులు రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన వర్గమని, వారికి న్యాయం జరిగేంతవరకు ఉద్యమం ఆపేది లేదని స్పష్టం చేశారు.ఆయన మాట్లాడుతూ వాల్మీకుల జనాభా రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షలకు పైగా ఉందని తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములను నిర్ణయించే శక్తి వాల్మీకుల ఓట్లకు ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ నేటికీ ఈ వర్గం విద్య, ఉద్యోగం, ఆర్థిక రంగాల్లో అట్టడుగున ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి వాల్మీకులను షెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలని కోరారు. ఎస్టీ హోదా వస్తేనే వారికి రిజర్వేషన్లు, విద్య, ఉపాధి, గృహ, ఆరోగ్య పథకాల్లో పూర్తి ప్రయోజనాలు అందుతాయని చెప్పారు.వాల్మీకుల ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఈ నెల 19వ తేదీన కోసిగిలో భారీ ఎత్తున వాల్మీకి చైతన్య సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి నాయకులు, సంఘాలు, యువకులు, మహిళలు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్టీ హోదా వచ్చే వరకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి చట్టబద్ధంగా హోదా కల్పించాలని కోరారు.

# మాధవరం చెక్ పోస్టు వద్ద కఠిన తనిఖీలు

మంత్రాలయం పరిధిలోని మాధవరం చెక్ పోస్టు వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.



మంత్రాలయం,శివసూర్య, జూలై 10:మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది రాకపోకలు సాగించే అన్ని రకాల వాహనాలను తనిఖీ చేశారు. బీమా, నడిపే లైసెన్సు, కాలుష్య ధ్రువపత్రం, రిజిస్ట్రేషన్ పత్రాలు సరిగా లేని వాహనాలకు మోటారు వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు కూడా నిర్వహించారు. వాహనాదారులకు మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుందని సిఐ దస్తగిరి బాబు, ఎస్సై విజయ్ కుమార్ అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనం నడిపితే కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. వాహనాదారులు అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని, నిబంధనలు పాటించాలని సూచించారు.

# నాలుగో స్తంభంపై దాడి చేస్తే ఊరుకునేది లేదు...

జర్నలిస్టులపై బెదిరింపులు ఆపండి

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంత్రాలయం ఎస్సైకి వినతిపత్రం



మంత్రాలయం(ప్రతినిధి)శివసూర్య,జూలై 10:ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులకు పాల్పడితే ఏమాత్రం సహించబోమని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నేతలు తీవ్రంగా హెచ్చరించారు.కౌతాళంలో వైఎస్ఆర్సీపీ నేతల అక్రమ ఆక్రమణలపై కథనాలు ప్రచురించినందుకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వి. ప్రకాష్ రెడ్డిని ఫోన్ ద్వారా దారుణంగా దూషించి "నీ అంతం చూస్తా" అంటూ ప్రాణాలకు ముప్పు తెచ్చేలా బెదిరించిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త బలరాంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మంత్రాలయం పోలీసు స్టేషన్లో ఎస్సై మల్లికార్జునకు ఏపీయూడబ్ల్యూజే తాలూకా అధ్యక్షులు జయరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మంత్రాలయం నియోజకవర్గంలో నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వి. ప్రకాష్ రెడ్డి, టీవీ 5 రిపోర్టర్ రామస్వామి కౌతాళంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ప్రభుత్వ భూములు, వాగును ఆక్రమించి ఇళ్లు నిర్మించిన విషయంపై బాధితుల గోడును క్షేత్రస్థాయిలో సేకరించి కథనాలు రాశారన్నారు. ఆ కథనాలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, టీవీ5 ఛానెళ్లలో ప్రసారమైన వెంటనే కక్ష పెంచుకున్న అక్రమ నిర్మాణదారుడు, వైఎస్ఆర్సీపీ కార్యకర్త బలరాం తండ్రి పరశు రామ్ గురువారం సాయంత్రం ప్రకాష్ రెడ్డికి ఫోన్ చేసి నీచమైన భాషలో దూషించడంతో పాటు ప్రాణహాని విధంగా బెదిరించాడని ఆరోపించారు.నిందితుడిపై ఇప్పటికే పలు పోలీసు స్టేషన్లలో కేసులు ఉన్నాయని, అలాంటి నేర చరిత్ర ఉన్న వ్యక్తి జర్నలిస్టును బహిరంగంగా బెదిరించడం దారుణమన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే విలేకరులకు రక్షణ లేకుంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. బలరాంపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, జర్నలిస్టులకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ ఏపీయూడబ్ల్యూజే తాలూకా ప్రధాన కార్యదర్శి హుస్సేని జీ రావు, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్య నారాయణ, మండల గౌరవ అధ్యక్షులు రానోజీ రావు, మాజీ మండలాధ్యక్షులు భీమరాయ్ తదితరులు

# మద్యం విక్రేతలపై ఉక్కు పాదం....ఎస్సై మల్లికార్జున



మంత్రాలయం,శివసూర్య,జూలై 10:మంత్రాలయం లో అక్రమ మద్యం విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నామని మంత్రాలయం ఎస్సై మల్లికార్జున తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మోండి హనుమంత్ ను అరెస్ట్ చేసి 180 మి.లీ మద్యం బాటిళ్లు 90 స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ మేరకు నిందితుడిపై లిక్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నార .మండలంలో ఎక్కడ అక్రమ మద్యం విక్రయాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం విక్రయాల గురించి సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని సూచించారు. అక్రమ మద్యం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, అలాంటి వారిని ఉపేక్షించబోమని ఎస్సై మల్లికార్జున స్పష్టం చేశారు.

# రెకమెండేషన్లతో సీట్లు కేటాయించే సంస్కృతి భారతీయ జనతా పార్టి సిద్దాంతం కాదు...

జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్



కర్నూలు(నందవరం)శివసూర్య,జూలై 10:ఈ మధ్యకాలంలో కొంతమంది దురాశపరులు, అవకాశవాదులు ఎమ్మిగనూరు పట్టణంలో బిజెపి పార్టీతరపున కౌన్సిలర్ సీట్లు ఇప్పిస్తామని వార్డు ఇంచార్జిలను మభ్యపెడుతున్నారని తెలిసింది. కానీ బిజెపి పార్టి జిల్లా అదిష్టానం మరియు రాష్ట్ర అదిష్టానం ఎవరయితే సమర్థవంతంగా ఎలెక్షన్లలో నిలబడి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయో అలాంటి వారి రిపోర్టు పార్టి అంతర్గత సర్వే ద్వారా తీసుకున్న తరువాత అలాగే కూటమి దర్మం ఒప్పందాల ప్రకారం బిజెపి పార్టి అదిష్టానం తీర్మానం తీసుకుని కౌన్సిలరు సీట్లను కేటాయిస్తుందని తెలియచేశారు.కాబట్టి బిజెపి నాయకులు ఇలాంటి మోసపూరిత ఒప్పొందాలకు తలొగ్గకుండా, పార్టిలో వర్గభేదాలకు తావులేకుండా అందరు సమిష్టిగా కృషిచేసి తమతమ వార్డులలో బిజెపి పార్టి బలోపేతం చేసుకుని రానున్న స్తానిక ఎన్నికలలో ఎమ్మిగనూరు పట్టణంలో అఖండ విజయం సాధించి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బారతీయ జనతా పార్టి జండా రెపరెపలాడాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు.యావత్ దేశం గర్వించదగ్గ అభిమాన నేత గౌరవ ప్రదానమంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడి గారి 12 సంవత్సరాల సుపరిపాలనలో మన రాష్ట్రానికి ఎక్కువశాతం నిదులను కేటాయించడం జరిగింది అలాగే అన్ని కులాల అన్ని మతాల బడుగుబలహీన వర్గాలకు ఎన్నో పతకాలను అందించిన ఘనత మన నేత మోడి గారిది. ఆయన చేసిన ఎనలేని కృషిని ప్రజలలో తీసుకెళ్లవలసిన బాధ్యత మన అందరిమీద వుందని తెలియచేశారు.అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపుగా 271 బూతులలో " కార్యక్రమం జరుగుతోంది–నీ దీూా 2 లు ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చెయ్యాలని, అలాగే టౌన్ లో దాదాపుగా 82 బూత్ లు ఉండగా అందులో ఎవరుకూడా నిర్లక్షం చెయ్యకుండా ప్రతిఒక్క 2 లు ' కార్యక్రమాన్ని వేగవంతం చెయ్యాలని అలాగే చేసిన ప్రతికార్యక్రమాన్ని ఫొటోలతో పాటు సరళ్ ఆప్ లో అప్లోడ్ చెయ్యాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు.సరళ్ అప్ లో ఎలా అప్లోడ్ చెయ్యాలనేది పూర్తివివరాలకోసం ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర గారిని సంప్రదించవలసిందిగా తెలిపారు.

# సోమల గూడూరు గ్రామంలో యూరియా పంపిణీ చేసిన జి వెంకటరామిరెడ్డి



నందవరం,శివసూర్య,జూలై 10:మండల పరిధిలోని సోమల గూడూరు గ్రామంలో మండల టిడిపి నాయకుడు జి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం యూరియా పంపిణీ చేపట్టారు అందులో భాగంగా



గ్రామంలో రైతుల కోసం సరిపడిన యూనియన్ అందిస్తామని రైతుల ఉద్దేశించి తెలిపారు. అలాగే గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో మండల టిడిపి నేడు కాసింవలి, నందవరం సహకార సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, మండల టిడిపి నాయకుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో తీవ్ర వర్షపాతంతో ఉన్న పంటలు పరిశీలించి వెంటనే తుంగభద్ర నది నుండి ఉన్న ఎత్తిపోతల పథకాలను మండల టిడిపి నాయకులు అధ్యక్షులు ఖాసీం వలి, మండల టిడిపి నాయకుడు జీ వెంకట్రామిరెడ్డి పంప్ హౌస్ లో పరిశీలించారు వెంటనే అక్కడే ఉన్నాఅధికారులను మరమ్మతులు చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని డబ్బు రూపంలో ఖర్చు అయిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి డబ్బులు మంజూరు చేస్తామని రైతులు ఉద్దేశించి తెలిపారు. రైతుల కోసం టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రైతుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె వెంకటరామిరెడ్డి, రామలింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్ర, మునుస్వామి, తెలుగు వీరేష్, సత్య రెడ్డి, సామేలు, పార్టీ బూత్ కన్వీనర్లు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# తమిళనాడు గవర్నర్‌ను కలిసిన హెచ్.హెచ్. శ్రీ స్వామీజీ

రాజ్ భవన్‌లో ఆత్మీయ సమావేశం



మంత్రాలయం(ప్రతినిధి)శివసూర్య,జూలై 10:తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ గురువారం చెన్నై రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హెచ్.హెచ్. శ్రీ స్వామీజీ గవర్నర్‌ను ఆశీర్వదించారు. ఇరువురి మధ్య సుమారు 20 నిమిషాల పాటు ఆత్మీయ సంభాషణ జరిగింది. సమాజంలో ఆధ్యాత్మిక విలువల పెంపు, యువతలో నైతికత, సేవా కార్యక్రమాల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. దేశ సమైక్యత, సామరస్యం కోసం ఆధ్యాత్మిక సంస్థలు చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు.గవర్నర్ శ్రీ అర్లేకర్ స్వామీజీ ఆశీర్వాదాలు తీసుకుని, తమిళనాడు ప్రజల శ్రేయస్సు కోసం ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశం సామాజిక, ఆధ్యాత్మిక రంగాలకు స్ఫూర్తినిచ్చేలా ఉందని అధికారులు తెలిపారు.

# ఐజలో కొండచి లువ కలకలం.



అయిజ (శివసూర్య )జోగులాంబ గద్వాల జిల్లా అయిజలోని గుర్రం తోట వీధిలో టీ పొడి భాస్కర్ ఇంటి ముందు భారీ కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయపడ్డారు. శబ్దం విని కొండచిలువ రాళ్ల కుప్పల్లోకి వెళ్లింది. గత 10 రోజులుగా వాగు దగ్గర కనపడిన కొండచిలువ.ఇప్పుడు వీధిలో కనిపించడంతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.స్నేక్ క్యాచర్కు సమాచారం ఇచ్చి, కొండచిలువను పట్టుకోవాలని వేడుకుంటున్నారు.

